# ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

మనప్రజాప్రతినిది//చేగుంట జూలై 7 :చేగుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడుతూ గౌరవ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధించి సామాజిక ఉద్యమాలు ద్వారా సకల జనులకు మేలు చేశారని ఆరోగ్యశ్రీ పథకం వికలాంగులు వితంతువులు గుండె జబ్బు పిల్లల కోసం ఇలా సమాజానికి సేవ చేయడం సమాజంకు అండగా ఉండడం ద్వారా వర్గీకరణ




సాధించామని పేర్కొన్నారు. మండలం లో వివిధ గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులు జెండా ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొలుపుల రామస్వామి మాదిగ, కోషాధికారి బక్క సాయి బాబా మాదిగ, ఖాజీపూర్ వెంకన్న మాదిగ, శంకర్ మాదిగ, లీలా రాములు, చిన్న ఎల్లం మాదిగ, జిల్లా నాయకులు వరిగంట అశోక్ మాదిగ, శీను మాదిగ,మాదిగ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతానికి కృషి చేయాలి

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:అఖిలపక్ష సమావేశంలో ధనుంజయ నాయుడు విజ్ఞప్తి. ఈ నెల తొమ్మిదో తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు నేరేడుచర్ల లోని సిపిఎం కార్యాలయం జరిగిన ఏఐటియుసి, సిఐటియు, టి యు సి ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్య,కేవిపీఎస్ ఏఐవైఎఫ్ సంయుక్త సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోనూ దేశంలోనూ కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలకాలని, కేంద్రంలో అధికారులు ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో విదేశీ బ్యాంకులలో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తెస్తావని అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తావన్నమాట బుట్ట దాఖలయిందని అబద్ధాల పునాదుల మీదనే ప్రభుత్వాన్ని




నడిపిస్తున్నారని ఆయన ధ్వజం ఎత్తారు వామపక్ష పార్టీలు సాధించుకున్న మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని అందుకే ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధిస్తున్నారని కానీ కేంద్రం ఆటలు సాగనీయ బోమని ఆయన హెచ్చరించారు సమావేశానికి సీఐటీయూ మండల అధ్యక్షుడు నీల రామ్మూర్తి అధ్యక్షత వహించగా, పట్టణ సిపిఎం కార్యదర్శి కొదమగుండ్ల నగేష్,, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఇంజమూరు వెంకటయ్య సిపిఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి వాసా పల్లయ్య టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు ఏఐటియుసి నాయకులు ముత్యాల భాస్కర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం అంబటి భిక్షం చందమల్ల నవీన్ సంతోష్ కృష్ణవేణి పాల్గొన్నారు

# ఎమ్మెల్యే బొజ్జల సహకారంతో

## తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం :తాగునీటి సమస్య పరిష్కారం ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజుల కండ్రిగ గ్రామంలో కొద్ది రోజులుగా గ్రామస్తులు నీటి సమస్యతో సత మత మౌతున్నారు. ఈ సమస్యనుస్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి గ్రామస్థులు తీసుకుని పోగా స్పందించి ఏర్పేడు మండల ఎంపీడీఓ సౌభాగ్యమ్మ గారికి చరవాణి ద్వారా తెల్పి వెంటనే బోర్ మోటార్ బిగించి పరిష్కరించడం జరిగింది.రాజులకండ్రిగ గ్రామస్థులు



ఎమ్మెల్యే కి మరియ ఏర్పేడు మండలాధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు కి ధన్యవాదాలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.రాజులకండ్రిగ టీడీపీ క్లస్టర్ గుండ్రాజు మురళి రాజు,సూరప సుబ్రమణ్యంరాజు,ఇంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వాకర్స్ వార్షికోత్సవం

**- సభ్యులకు డిస్కౌంట్ వైద్య సేవలు**
**- నూతన సభ్యులు, క్లబ్బుల ఏర్పాటుకు కృషి**
**-ఎలెక్ట్ ప్రెసిడెంట్ రవిరాజు వెల్లడి.**



ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా: ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా సభ్యులను, క్లబ్బులను ఏర్పాటు చేయడానికి కృషి చేయనున్నట్లు ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి తిరుపతిలో శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి ప్రసంగించారు. డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో లక్షలాది మంది సభ్యులతో వాకర్స్ అసోసియేషన్ లు నిత్యం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి అన్నారు. వాకర్ సభ్యులకు వివిధ ఆసుపత్రులలో డిస్కౌంట్ వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలలో పార్వతీపురంలో జరిగే ఇంటర్నేషనల్ వాకర్స్ సమావేశానికి అన్ని వాకర్స్ అసోసియేషన్ లోని ముఖ్య నేతలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఐఎంఏ అధ్యక్షులు ఆర్ఆర్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి, దేహదారుధ్యానికి నడక ముఖ్యమన్నారు. నగర పరిధిలోని వివిధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులను, ఇతర ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో డాక్టర్ రవి రాజు, ఆర్ఆర్ రెడ్డి, మాధవ నాయుడు, కోనేటి రవి రాజు, కృష్ణ ప్రసాద్, సాంబశివారెడ్డి, బాలాజీ, కృష్ణమూర్తి, సాయి కృష్ణమరాజు, సుకుమార్ రాజు,వెంకట్ రాయల్, శాంబోల హరినాథ్, అధిక సంఖ్యలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణ

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:అక్బర్ పేట్ భూంపల్లి మండల్ సిద్దిపేట జిల్లాఎమ్ ఆర్ పి ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్ ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అక్బర్పేట్ భూంపల్లి మండలంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ ఆర్ పి ఎస్ ఎస్ఎమ్ ఎస్ పి మండల అధ్యక్షులు కాకి కొండలు మాదిగ జీడిపల్లి రాజశేఖర్ మాదిగ మరియు పాల్గొనడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బోట్ల కృపవరం మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యదర్శి పార ప్రవీణ్ మాదిగ సీనియర్ నాయకులు బండమీది మల్లయ్య ఈ కార్యక్రమంలో గ్రామం నుంచి వచ్చిన అధ్యక్షులు కార్యకర్తలు పార మధు మాదిగ ఉస రమేష్ మాదిగ దుబ్బ సురేష్ మాదిగ కాకి మనోజ్ మాదిగ దొమ్మట రాజు మాదిగ కరుణాకర్ మాదిగ పెద్దమాతరి జయంత్ మాదిగ రాకేష్ మాదిగ శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది




# కబ్జా నుండికాపాడండి సార్....

ప్రజాప్రతినిధి//వెంకటగిరి మండలం : తిరుపతి జిల్లా వెంకటగిరి రూరల్ మండలం వల్లివేడు పంచాయతీలో చేరిన భూతపాల్యం గిరిజనులు 7-7-2025 వ తేదీన తిరుపతి కలెక్టరేట్లో టి.జి.ఆర్.ఎస్ లో అర్జీ ఇవ్వడం జరిగింది.తరువాత జిల్లా ఇన్చార్జి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ భూతపాల్యం గిరిజనులు మరియు ఎస్.సీ,ఎస్.టీ జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ,డెభైఐదు సంవత్సరాలుగా స్మశాన దారీ కలదు.ఆ స్మాసనాన్ని పక్కన ఉన్న భూమి రైతులు దారిని ఆక్రమించి,కబ్జా చేశారు.గిరిజనుల స్మశానానికి పోవాలంటే దారి లేకుండా పోతున్నది.తక్షణమే భూతపాల్యం స్మశాన దారి సర్వే చేసి,తక్షణమే హద్దులు ఏర్పాటు చేయాలని కోరడమైనది.మంత్రి స్పందించి భూత పాల్యం గిరిజనులకు స్మశాన దారి ఏర్పాటు చేసి,సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేస్తానని భూతపాళ్యం స్మశాన దారికి ఏర్పాటు చేయాలని తిరుపతి కలెక్టర్ డా.వేంకటేశ్వర ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గిరిజనలు సిద్ద రామయ్య,ముని సుబ్రమణ్యం,పి.సుబ్రమణ్యం,పి.వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు



ప్రజాప్రతినిధి//అన్నమయ్య జిల్లా:అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై చర్యలు తీసుకోవాల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి దళిత నేతల్ని గాయపరిచి బాధితులపై తప్పుడు కేసులు.తధాగాదుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి,కుల వివక్షతో బౌద్ధవులను అవమానించి- దురుసు ప్రవర్తనతో దళిత నేతలు గాయపరిచి- బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీద రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని నేడు తిరుపతి కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ,రాష్ట్ర కార్యదర్శి మల్లారపు వాసు లు జిల్లా డిప్యూటీ కలెక్టర్ రోజా రాణి వినతిపత్రం అందజేశారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు, మల్లెమొగ్గలు ఉమాపతి మాట్లాడుతూ మదనపల్లి లో బుద్ధుని కొండ మీద గల బుద్ధ భగవాన్ తలను నరికిన అసాంఘిక శక్తులను గుర్తించి అరెస్టు చేయాలని మదనపల్లి లో శాంతియుత నిరసన దీక్ష చేపట్టిన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ అరెస్టు చేసి, పోలీసు స్టేషన్లో నిర్బంధించి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో భౌతికంగా దాడి చేసి గాయపరిచి అక్రమ కేసులు బనాయించడం చాలా హేయమైన చర్య అని ,అన్నమయ్య జిల్లాలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పౌర హక్కుల్ని గాలికి వదిలేసి తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అన్యాయాన్ని ప్రశ్నించిన అనేకమంది ఉద్యమకారుల పట్ల కుల అహంకార భావంతో అక్రమ కేసులు కట్టించిన ఘనత విద్యాసాగర్ నాయుడుకే దక్కుతుందని, ఏ జిల్లాలో లేని అప్రజాస్వామిక విధానాలను అన్నమయ్య జిల్లాలో అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వీరు మండిపడ్డారు. లిబుద్ధుని, బౌద్ధ అమరావతి రాజధాని పేరుతో వాడుకుంటూ సౌత్ ఆసియా దేశాల సహాయ సహకారాలు పొందుతున్న కూటమి